పుష్పాలు వేస్తారు.పదమాపద భాగ్యవాన్ ఆత్మ సదా తన యొక్క మెరుస్తున్న భాగ్య సితార ద్వారా ఇతరాత్మలకు కూడా భాగ్యవంతులుగా అయ్యే వెలుగుని ఇస్తుంది,. బాప్‌దాదా ఇటువంటి భాగ్యవంతులైన పిల్లలను చూస్తున్నారు.దూరంగా ఉన్నా, సన్ముఖంగా ఉన్నా కానీ సదా బాబా యొక్క హృదయంలో నిండి ఉన్నారు.అందువలనే సమానం నుండి సమీపంగా ఉంటున్నారు. ఇప్పుడు మిమ్మల్ని మీరు అడగండి - నేను ఏవిధమైన భాగ్యవాన్ ఆత్మని! అని. మీకు మీరు తెలుసుకోగలరు కదా! ఇతరులు చెప్పటం ద్వారా అంగీకరించవచ్చు లేదా అంగీకరించకపోవచ్చు కానీ అందరు స్వయాన్ని నేనెవరు అనేది తెలుసుకుంటున్నారు. అర్ధమైందా! అయినప్పటికీ బాప్‌దాదా అంటున్నారు, భాగ్యహీనుల నుండి భాగ్యవంతులుగా అయితే అయ్యారు కదా! అనేక రకాలైన దు:ఖం, బాధల నుండి రక్షించుకున్నారు. స్వర్గానికి యజమాని అయితే అవుతారు. ఒకటి, స్వర్గంలోకి రావటం, రెండు, రాజ్యాధికారిగా అవ్వటం. వచ్చేవారిలో అందరు ఉంటారు కానీ ఎప్పుడు మరియు ఎక్కడ వస్తాను అనేది స్వయాన్ని అడగండి.బాప్‌దాదా యొక్క రిజిష్టర్‌లో అయితే స్వర్గంలోకి వచ్చేవారి జాబితాలో పేరు వచ్చేసింది. ప్రపంచం వారి కంటే మంచివారే కానీ చాలా మంచివారు కాదు.కనుక ఏం చేస్తారు? ఏ జోన్ మొదటి నెంబర్‌లోకి వస్తుంది! ప్రతి జోన్ యొక్క విశేషత ఎవరిది వారిదే.

పదమ ఆసనధారి పదమాపద భాగ్యవాన్ ఆత్మలకు, సదా ప్రతి సెకను, ప్రతి సంకల్పంలో నిరంతర సేవాధారులకు, సదా విశాలహృదయులుగా అయ్యి సర్వ ఖజానాలను ఇతరులకు ఇచ్చేవారికి, మాస్టర్ దాత, స్వయం యొక్క సంపన్నత ద్వారా ఇతరులను కూడా సంపన్నంగా చేసేవారికి, శ్రేష్ట భాగ్యం యొక్క అధికారులకు, సదా శ్రేష్ట రుజువును ఇచ్చే సుపుత్రులైన పిల్లలకు బాప్‌దాదా యొక్క ప్రియస్మృతులు మరియు నమస్తే.

## భావన గల ఆత్మకి లేదా జ్ఞానీ ఆత్మకి గల లక్షణాలు .... 19-4-84

శ్రేష్ట అధికారాన్ని ఇచ్చేవారు, విజయీరత్నాలుగా తయారుచేసే బాప్‌దాదా మాట్లాడుతున్నారు

ఈరోజు బాప్‌దాదా పిల్లలందరిని చూస్తున్నారు. ఏ పిల్లవాడు భావనతో బాబా దగ్గరికి చేరుకున్నాడు? ఏ పిల్లవాడు గ్రహించి పొందటానికి మరియు తయారవటానికి చేరుకున్నాడని. రెండు రకాలైన పిల్లలు బాబా దగ్గరకు చేరుకున్నారు. భావన కలవారు భావనకి ఫలంగా శక్తిననుసరించి సుఖం, శాంతి, జ్ఞానం లేదా శ్రమ యొక్క ఫలాన్ని పొంది దానిలోనే సంతోషం అయిపోతున్నారు. అయినా కానీ భక్తి యొక్క భావన మరియు ఇప్పుడు బాబా పరిచయంతో బాబా మరియు పరివారం పట్ల ఉండే భావనలో తేడా ఉంది. భక్తి యొక్క భావన అంధశ్రద్ధ యొక్క భావన. పరోక్షంగా కలుసుకునే భావన. అల్పకాలికంగా స్వార్ధ భావన. వర్తమాన సమయంలో జ్ఞానం ఆధారంగా ఉండే పిల్లల యొక్క భావన భక్తిమార్గం కంటే శ్రేష్టమైనది ఎందుకంటే పరోక్షంగా దేవాత్మల ద్వారా కాదు, ప్రత్యక్షంగా బాబాపట్ల భావన ఉంటుంది. గుర్తింపు ఉంది. కానీ భావనాపూర్వక గుర్తింపు మరియు జ్ఞానం ఆధారంగా ఉండే గుర్తింపులో తేడా ఉంటుంది. జ్ఞానం ద్వారా గుర్తించటం అంటే బాబా ఎవరు? ఎలాంటి వారో నేను కూడా అలాంటివాడినే అని.


Created by Universal Document Converter

విధిపూర్వకంగా తెలుసుకోవటం అంటే బాబా సమానంగా అవ్వటం. అందరూ తెలుసుకున్నారు. కానీ భావనాపూర్వకంలో మరియు జ్ఞానం యొక్క విధి పూర్వకంలో తేడా తెలుసుకోవాలి. అందువలన ఈ రోజు బాప్‌దాదా కొంతమంది పిల్లల యొక్క భావనని చూస్తున్నారు. భావన ద్వారా కూడా బాబాని గ్రహించటం ద్వారా వారసత్వాన్ని పొందుతున్నారు. కానీ సంపూర్ణ వారసత్వానికి అధికారి మరియు వారసత్వానికి అధికారిలో తేడా ఉఃటుంది. స్వర్గభాగ్యం లేదా జీవన్ముక్తి అధికారం భావన గలవారికి మరియు జ్ఞానీ ఆత్మలకి కూడా లభిస్తుంది. కానీ పదవిలో తేడా ఉంటుంది. బాబా అనే శబ్దం ఇద్దరూ అంటారు మరియు సంతోషంతో అంటారు. అందువలన బాబా అనటం మరియు అర్థం చేసుకున్న దానికి ఫలితంగా వారసత్వం అయితే లభిస్తుంది. జీవన్ముక్తికి అధికారానికి హక్కుదారిగా అయిపోతారు. కానీ అష్ట రత్నాలు, 108 విజయీ రత్నాలు, 16 వేలు మరలా 9 లక్షలు ఎంత తేడా వచ్చేసింది? మాల 16 వేలకి ఉంటుంది. మరియు 108కి కూడా ఉంటుంది. 108లో 8 విశేషం కదా! మాలలోని మణులుగా అయితే అందరూ అవుతారు. ఇద్దరినీ మణులు అనే అంటారు. 16 వేల మాలలోని మణి కూడా సంతోషంతో మరియు నాది అంటుంది. నా బాబా మరియు నా రాజ్యం అని. రాజ్య పదవిలో కూడా రాజ్యాధికారి మరియు రాజ్య భూమికి అధికారి మరియు రాజ్యభూమి యొక్క సంపర్కంలోకి వచ్చే అధికారులు ఉంటారు. తేడా ఉంది కదా! భావనగల ఆత్మకి మరియు జ్ఞానం కల ఆత్మకి ఇద్దరికీ నషా ఉంటుంది. చాలా మంచిగా ప్రభు ప్రియ విషయాలు వినిపిస్తారు. ప్రేమ స్వరూపంలో ప్రాపంచిక సంబంధాలు కూడా మర్చిపోతారు. నాకు ఒకే బాబా అనే సంలగ్నత యొక్క పాటలు కూడా పాడతారు. కానీ శక్తి రూపంగా ఉండరు. చాలా సంతోషంగా కనిపిస్తారు. కానీ కొంచెం మాయ యొక్క విఘ్నం రాగానే భావనగల ఆత్మలు తొందరగా భయపడిపోతారు. ఎందుకంటే జ్ఞానం యొక్క శక్తి తక్కువగా ఉంటుంది. ఇప్పుడిప్పుడే చాలా మజాలో ఉన్నట్లు కనిపిస్తారు. మరలా ఇప్పుడిప్పుడే మాయ యొక్క చిన్న యుద్ధానికి కూడా సంతోషం యొక్క పాటలకి బదులుగా ఏం చేయను? ఎలా చేయను? ఏమవుతుంది? ఎలా అవుతుంది? ఇలా ఎందుకు? ఏమిటి? అనే పాటలు పాడటంలో కూడా తక్కువగా ఉండరు. జ్ఞానీ ఆత్మలు సదా స్వయాన్ని బాబాతో పాటూ ఉండే మాస్టర్ సర్వశక్తివంతులుగా భావిస్తారు. అందువలన మాయని దాటేస్తారు. ఎందుకు, ఏమిటి అనే పాటలు పాడరు. భావనగల ఆత్మలు కేవలం ప్రేమ యొక్క శక్తితో ముందుకు వెళ్తూ ఉంటారు. మాయని ఎదుర్కొనేశక్తి ఉండదు. జ్ఞానీ ఆత్మ సమానంగా అయ్యే లక్ష్యంతో సర్వశక్తులని అనుభవం చేసుకుని ఎదుర్కొనగలదు. ఇప్పుడు మిమ్మల్ని మీరు అగడండి నేనెవరని. భావనగల ఆత్మలా లేక జ్ఞానీ ఆత్మలా? బాబా అయితే భావన గల ఆత్మలను చూసి కూడా సంతోషిస్తున్నారు. నా బాబా అని అనటానికి అయితే అధికారిగా అయిపోయారు కదా! మరియు అధికారాన్ని తీసుకోవటానికి కూడా హక్కుదారిగా అయిపోయారు. పూర్తిగా తీసుకోవాలా లేక కొంచెం తీసుకోవాలా? వారు పురుషార్థం అనుసరించి ఎంతగా జోలె నింపుకోవాలో అంతగా నింపుకోగలరు. భండారా తెరిచే ఉంటుంది. తాళం ఉండదు. ఎందుకంటే బాబా దయాసాగరుడు కదా! తరగదు. బేహద్‌గా ఉంటుంది. తీసుకునేవారే అలసిపోతారు. ఇచ్చేవారు అలసిపోరు. ఎందుకంటే వారి చేయవలసిన శ్రమ ఏముంటుంది? దృష్టి ఇచ్చారు మరియు అధికారం ఇచ్చారు. తీసుకునేవారికి కూడా శ్రమ ఉండదు. కేవలం సోమరితనం వల్ల పోగొట్టుకుంటున్నారు. పోగొట్టుకోవటం. పొందటం,

Created by Universal Document Converter

పోగొట్టుకోవటం. ఈ శ్రమతోనే అలసిపోతున్నారు. జాగ్రత్తగా, తెలివిగా ఉంటే సదా ప్రాప్తి స్వరూపులుగా ఉంటారు. ఎలాగైతే సత్యయుగంలో దాసీలు సదా ముందు, వెనుక సేవ కోసం వెంట ఉంటారో, అలాగే జ్ఞానీ ఆత్మలకి బాబా సమానశ్రేష్ఠ ఆత్మకి ఇప్పుడు కూడా సర్వశక్తులు, సర్వగుణాలు సేవాధారి రూపంలో సదా తోడుగా ఉంటాయి. ఏ శక్తి లేదా గుణాన్ని ఆహ్వానం చేసినా హాజరుగా ఉంటాయి. ఇటువంటి స్వరాజ్యాధికారులే విశ్వరాజ్యాధికారులుగా ఉంటారు. అంటే శ్రమ అనిపించదు కదా! ప్రతీ శక్తి, ప్రతీ గుణంతో సదా విజయీ కదా! అలా అనుభవం చేయిస్తున్నారా? డ్రామా వేసి చూపిస్తారు. రావణుడు తన వారితో సవాలు చేస్తాడు. బ్రాహ్మణాత్మ స్వరాజ్యాధికారి ఆత్మ తన శక్తులతో, గుణాలతో సవాలు చేస్తుంది. ఇటువంటి సేవాధారిగా అయ్యారా లేక సమయానుసారంగా శక్తులను కార్యంలో ఉపయోగించలేకపోతున్నారా? బలహీనరాజుని ఎవరూ గౌరవించరు. రాజుని ప్రజలు గౌరవించాలి. బలంగా ఉండే రాజు అందరినీ తన ఆజ్ఞానుసారంగా నడిపిస్తాడు. మరియు రాజ్యాన్ని పొందుతాడు. సహజాన్ని కష్టంగా చేసుకోవటం మరలా అలసిపోవటం సోమరితనానికి గుర్తు. పేరుకి రాజు. ఎవరూ అదుపులో ఉండరు. అలాంటివారిని ఏమంటారు? కొందరు అంటారు కదా 'నేను అనుకున్నాను సహనశక్తి కావాలి అని. కానీ తర్వాత జ్ఞాపకం వచ్చింది' అని. ఆ సమయంలో ఆలోచించినా కానీ సహనశక్తితో కార్యం చేయలేరు. దీని అర్థం ఏమిటంటే ఇప్పుడు పిలిస్తే రేపు వస్తుంది. అంటే అదుపులో ఉన్నట్లా? అలా అయిపోయింది అంటే మీ శక్తి అదుపులో లేనట్లు. సేవాధారి సమయానుసారం సేవ చేయకపోతే ఆ సేవాధారిని ఏమంటారు? అందువలన సదా స్వరాజ్యాధికారిగా అయ్యి సర్వశక్తులను, గుణాలను స్వయం పట్ల మరియు సర్వుల పట్ల సేవలో ఉపయోగించండి. అర్థమైందా? కేవలం భావం గలవారిగా అవ్వకండి. శక్తిశాలిగా అవ్వండి. మంచిది. రకరకాల ఆత్మల యొక్క కలయిక చూసి సంతోషిస్తున్నారు. మధువనం వారు ఎన్ని మేళాలను చేస్తున్నారు. ఎన్ని రకాల గ్రూపులు వస్తాయి. బాప్‌దాదా కూడా వెరైటీ పుష్పగుచ్ఛాన్ని చూసి హర్షిస్తున్నారు. శివుని పెళ్ళికి మహిమ ఉంది కదా అని చూస్తున్నారు కదా! బాబా బాబా అంటూ అందరూ వచ్చేసారు కదా! మధువనం అయితే చేరిపోయారు. ఇప్పుడు సంపూర్ణ గమ్యం చేరుకోవాలి.

సదా శ్రేష్ఠ అధికారాన్ని పొందేవారికి, విజయీ ఆత్మలకు, సదా అధికారంతో సర్వశక్తుల ద్వారా సేవ చేసేవారికి, శక్తిశాలి ఆత్మలకు, సదా రాజ్య సింహాసనాధికారిగా అయ్యే అధికారి ఆత్మలకు బాప్‌దాదా యొక్క ప్రియస్మృతులు మరియు నమస్తే.


Created by Universal Document Converter